జై శ్రీమన్నారాయణ!

పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామివారి స్వీయపర్యవేక్షణలో

# విజయకీలాద్రి దివ్యక్షేత్రముపై జరుగు ప్రతిష్ఠా మహోత్సవములు






## 21.2.2026 నుండి 26.02.2026 వరకు

శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారు,

శ్రీభూనీళా సమేత వైకుంఠనాథ పెరుమాళ్, శ్రీలక్ష్మీ హయగ్రీవస్వామివారు

శ్రీయోగాంజనేయ స్వామివార్ల

ఆలయ ప్రతిష్ఠా మహోత్సవములు



జై శ్రీమన్నారాయణ!



# శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయము

సహస్ర చంద్ర ప్రతిమొదయాళుః లక్ష్మీముఖాలోకనలోల రుద్రః ।
దశావతారైః పరితః ప్రకీర్తితో నృకేసరీ మంగళ మాతనోతు ॥

భగవంతుడు దేన్నైనా సహిస్తాడు కానీ, తన భక్తులను బాధలకు గురిచేస్తే మాత్రం అరక్షణం తట్టుకోలేడు. విష్ణుద్వేషి అయిన హిరణ్యకశిపుడు, శ్రీమహావిష్ణు మీద ద్వేషభావంతో భక్తుడైన ప్రహ్లాదుని వేధించాడు. శ్రీహరి నామ తన్మయత్వంతో ఉన్న ప్రహ్లాదుని చూసి నీ హరి ఎక్కడున్నాడు అని అడిగాడు హిరణ్యకశిపుడు. చూపాడు ప్రహ్లాదుడు. ప్రత్యక్షమయ్యాడు నరసింహస్వామి. హిరణ్యకశిపుని పట్టుకుని వాడి అయిన గోళ్ళతో చీల్చేసాడు. అంత ఉగ్రరూపంలోనూ, ప్రహ్లాదుడికి ప్రసన్నుడిగా అభయప్రదాతగా దర్శనమిచ్చాడు స్వామి. ఆ లక్ష్మీనరసింహస్వామి వారు మన తప్పులకు ఆగ్రహించకుండా, తనను చల్లబరిచే అమ్మతో కూడి విజయకీలాద్రిపై వేంచేసి ఉన్నారు.

# శ్రీ భూ,నీళా, వైకుంఠనాథస్వామి ఆలయము

వందారు జనమందారం, వైకుంఠాదాగతం ప్రభుమ్ ।
వందే విజయకీలాద్రి వాసంవైకుంఠనాయకమ్ ॥



జగన్నాథుడైన శ్రీమన్నారాయణునికి నిత్యనివాసం పరమ పదం. శేషపాన్పుపై ఆసీనుడై, ఎడమ పాదమును చాపి, కుడిపాదం ముడుచుకుని, కుడికాలుపై కుడిచేతిని పెట్టుకుని, ఎడమచేతిని అనంతుడిపై ఉంచి, శ్రీదేవి సమేతంగా శంఖ చక్రధారియై ఆభరణాలతో ప్రకాశిస్తూ ఉండే ఆ శ్రియఃపతి ఆ వైకుంఠం వీడి, భక్త రక్షణార్థం విజయకీలాద్రికి వచ్చి విజయం చేస్తున్నాడు. ఇది భూలోక వైకుంఠము.

ఇది మన భాగ్యం. మనకు అతి సమీపంలో ఉన్న సీతానగరం విజయకీలాద్రిపై స్వామి అవతరించడం మన విన్నపాల నవధరించడమూ, మన పుణ్యాల పంట. ఆ వైకుంఠనారాయణుని సేవిద్దాం...! పాప భంజనుడు, భక్త రంజనుడైన వైకుంఠనారాయణుని సేవిద్దాం..! రండి..! సేవించండి..!

# శ్రీ లక్ష్మీహయగ్రీవస్వామివారు



జ్ఞానానందమయం దేవం నిర్మల స్పటికాకృతిం ।
ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మ హే ॥

మనుష్యులను బాగుచేయడము కోసం భగవంతుడెత్తిన అవతారములు ఎన్నో చెప్పలేము. అన్ని అవతారాలు గురించి తెలుసుకోలేకపోయినా, సాక్షాత్తుగ జ్ఞానాన్ని ప్రసాదించిన అవతారాలు కొన్నైతే, ఆచరణ నేర్పిన అవతారాలు కొన్ని ఉన్నాయి. అలాంటి వాటిల్లో హయగ్రీవావతారం ఒకటి.

జ్ఞానము ఆనందము అత్యధికముగా కలిగిఉండి ప్రకాశిస్తున్న స్వచ్ఛమైన స్పటికము వంటి ఆకారము కలిగి సకల విద్యలకూ ఆధారభూతుడై గుర్రపు మెడ కలిగి యున్నటువంటి హయగ్రీవ స్వామి మనందరికీ మంచి విద్యను, బుద్ధిని అనుగ్రహించడం కోసం, విజయకీలాద్రి దివ్యక్షేత్రముపై దర్శనమివ్వబోతున్నాడు.



## కార్యక్రమ విశేషాలు



### 21.2.2026 - శనివారం

సాయంత్రం : శ్రీ విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురారోపణ.



### 22.2.2026 - ఆదివారం

ఉదయం : అగ్నిప్రతిష్ఠ, పంచగవ్య స్నపనం, తీర్థప్రసాదగోష్ఠి

సాయంత్రం : వాస్తుపూజ, మూలమంత్ర హవనం, పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్ఠి.



### 23.2.2026 - సోమవారం

ఉదయం : ఛాయాధివాసం, శ్రీ హయగ్రీవ ఇష్టి, పూర్ణాహుతి,

సాయంత్రం : మూలమంత్ర హవనం, జలాధివాసం, పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్ఠి



### 24.2.2026 - మంగళవారం

ఉదయం : మృత్తికాస్నపనం, నయనోన్మీలనం, మన్యుసూక్త హవనం, పూర్ణాహుతి

సాయంత్రం : శయ్యాధివాసం, పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్ఠి



### 25.2.2026 - బుధవారం

ఉదయం : శ్రీనారసింహ హవనం, పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్ఠి

సాయంత్రం : మూలమంత్ర హవనం, పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్ఠి



### 26.2.2026 -గురువారం

ఉదయం : మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ, ప్రథమారాధన, మంగళాశాసనం, ఋత్విక్ సమ్మానం, యజమానులకు ఆశీర్వచనం.



**ఆచార్యుల సమక్షంలో జరిగే ఈ ప్రతిష్ఠలో అందరూ**

**ప్రత్యక్షంగా కైంకర్యం సమర్పించి**

**హనుమంతుని అనుగ్రహాన్ని పొందగలరు.**

**ఈ ప్రతిష్ఠా కార్యక్రమంలో కైంకర్యంగా సమర్పించేవారు**

**Vijayakiladri Divya Kshethram**

Ac No. :094894600000141

YES Bank IFSC :YESB0000948

Eluru Road,Vijayawada

క్యుఆర్ కోడ్ లేదా అకౌంట్ నెంబరు ద్వారామీ కైంకర్యమును సమర్పించి
మీకు వచ్చినటువంటిమెసేజ్ని స్క్రీన్షాట్ను మరియు
మీ గోత్రం పేర్లను **8897151553** కు వాట్సాప్ చేయగలరు.

PAY BY
BHIM UPI
Scan QR Code

OR

VPA (Virtual Payment Address)/ UPI ID
VIJAYAKILADRI@yesbank

Powered by
YES BANK

## ఇదే మా ఆహ్వానం!


**శ్రీమదుభయవేదాంతాచార్యపీఠం,**

సీతానగరం - 522 501, గుంటూరుజిల్లా,

ఫోన్ : 08645-272929,

8897151553